
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.4 , కనిష్ఠం 19.7
కామారెడ్డి
జిల్లా వార్తలు
5
గురువారం 7 ఆగస్టు 2025



బోధనలో అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవు

బిచ్కుంద, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు బోధన చేసే విషయంలో అశ్రద్ధ వహిస్తే చర్యలు తీసుకుంటామని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల విద్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. నాసిరకం కూరగాయలు,వంట వస్తువులను వాడకుండా పౌష్టికాహార భోజనాన్ని విద్యార్థులకు అందివాలని తెలిపారు. వంటగది పరిసర ప్రాంతాలన్ని పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. విధుల నిర్వహణలో అశ్రద్ధ చూపకూడదని విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, ప్రిన్సిపల్ రాగిణి తదితరులు పాల్గొన్నారు.



అనుబంధాల.. ఆన్‌లైన్ రాఖీలు!

- విదేశాల్లోని సోదరులకు పంపేందుకు వీలు
- ఆన్‌లైన్, పోస్టల్, కొరియర్ సేవల జోరు
- ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో కార్గో కౌంటర్లు
- అంబుబాటులో ఈ కామర్స్ పోర్టళ్లు
- కాలానికనుగుణంగా రాఖీల్లో మార్పులు
- అందమైన అనుబంధం.. అంతులేని అనురాగం
- ఈనెల 9న రాఖీ పండుగ

• కామారెడ్డి (ఆంధ్రజ్యోతి)

అన్నా దమ్ములు, అక్కా చెల్లెళ్ల మధ్య అనుబంధాన్ని పెంచే అద్భుతమైన పండుగ రాఖీ. పండుగ రోజు తన సోదరుడి చేతికి రాఖీ కట్టి.. అన్ని వేళల్లో తనకు అండగా నిలవాలని కోరుతారు సోదరీమణులు. సోదరుడు వారి కాళ్లకు నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకుంటారు. సోదర, సోదరీ భావానికి ప్రత్యేకమైన ఈ రాఖీ పండుగ ఆనందాలను ఏ ఒక్కరు మిస్సవకుండా పలు సంస్థలు రాఖీల బట్వాడాకు అవకాశం కల్పించాయి. విదేశాల్లో ఉన్న సోదరులకు కూడా రాఖీలు అదే రోజు అందజేసే ఏర్పాట్లు చేశారు. అక్కా, చెల్లెమ్మలకు చేయాల్సిందల్లా ఆయా వెబ్‌సైట్లలోకి వెళ్లి క్లిక్‌మని ఆర్డర్ చేయడమే..

సరిహద్దుల్లోని అన్న కోసం..

మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన పాన్‌పట్టే వజ్రేశ్వరీ డిగ్రీ చదువుతోంది. ఆమె సోదరుడు పాన్‌పట్టే సాయితేజ ఇటీవలే ఆర్మీ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తున్న అన్నకు, యేటా ఇంటి వద్దే రాఖీ కట్టే చెల్లెలు ఈ ఏటా అన్నకు ఎలా రాఖీ కట్టాలని ఆలోచించింది. కొరియర్ ద్వారా రాఖీ, మిఠాయిలు పంపించింది. దగ్గర లేదన్న బాధ ఉన్నా.. పంపించిన రాఖీ అన్నయ్యకు చేరుతోందన్న ఆనందాన్ని వ్యక్తం చేసింది.

8



కాసులే లక్ష్యంగా!





- జిల్లాలో ఇష్టారీతిన వ్యవహరిస్తున్న డయాగ్నస్టిక్ సెంటర్‌లు
- చిన్నపాటి జ్వరాలకు సైతం పరీక్షల పేరుతో వేలాది రూపాయల దోపిడీ
- డెంగీ లేకున్నా ఉన్నట్టు రిపోర్టులు.. కమీషన్ల కోసం పరీక్షలకు రాస్తున్న వైద్యులు
- డిశ్చార్జ్ సమయంలో కేస్‌షీట్‌లు వారి వద్దే ఉంచుకుంటున్న వైనం
- అనుమతులు లేకుండా ఆయా మండలాల్లో డయాగ్నస్టిక్ సెంటర్‌ల నిర్వహణ
- వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక డ్రైవ్ చేపడితేనే దోపిడీకి అడ్డుకట్ట

కామరెడ్డి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులు వస్తే చాలు కొందరు డయాగ్నస్టిక్ సెంటర్లకు పండుగల మారుతోంది. కాసులే లక్ష్యంగా రోగం లేకున్నా రోగాన్ని అంటకట్టి ప్రస్తుత పరిస్థితిని క్యాష్ చేసుకుంటున్నారు. ప్రస్తుతం జిల్లాలో చాలా చోట్ల వైరల్ జ్వరాలు,డెంగీ, మలేరియా విస్తృతంగా వ్యాపిస్తున్నాయి. ఏ గ్రామంలో చూసినా వీరి సంఖ్య అధికంగానే ఉంటుంది. వైరల్ ఫీవర్‌లు, డెంగీ ఫీవర్లతో ప్లేట్‌లెట్స్ తగ్గి ప్రాణాల మీదకు వస్తుండడంతో రోగులు డాక్టర్‌లను ఆశ్రయిస్తున్నారు. దీంతో కమీషన్ల కోసం కక్కుర్తి పడుతున్న కొందరు డాక్టర్లు రోగులను కమీషన్‌లు ఎవరు ఎక్కువ ఇస్తే వారికి రిఫర్ చేస్తున్నారు. చిన్నపాటి జ్వరంతో బాధపడుతూ డాక్టర్ దగ్గరకు వెళితే చాలు నాడి పట్టకుండానే బీపీ, షుగర్, మూత్ర పరీక్ష, డెంగీ, మలేరియా లాంటి పరీక్షలు చేయించుకొని రావాలని సూచిస్తున్నారు. దీంతో డయాగ్నస్టిక్ సెంటర్‌లకు వెళ్తున్న వారికి బిల్లులు చూస్తే మతిపోతోంది. అయితే జిల్లాలోని ఆయా మండలాల్లో అసలు అనుమతి లేకుండానే డయాగ్నస్టిక్ సెంటర్‌లు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి రిపోర్టులు ప్రజల చేతుల్లో పెడుతున్నారు. జిల్లా వైద్యశాఖాధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపడితే విచ్చలవిడి దోపిడి, అర్హతలేని వారి డయాగ్నస్టిక్ సెంటర్ల నిర్వహణ బట్టబయలు అయ్యే అవకాశాలు ఉన్నాయి.

ఇష్టారీతిన డయాగ్నిస్టిక్ సెంటర్ల నిర్వహణ

ఎంతో కొంత వైద్య పరిజ్ఞానం ఉంటే చాలు ఆయా విభాగాలకు సంబంధించి పట్టాలు లేకున్నా డయాగ్నస్టిక్ సెంటర్‌లను జిల్లా కేంద్రంతో పా టు మండల కేంద్రాల్లో విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్నారు. పాథోలజిస్టులు, మైక్రో బయాలజిస్ట్‌లు లేకుండానే వైరల్ ఫీవర్‌లకు సంబంధించిన పరీక్షలు చేస్తూ డయాగ్నస్టిక్ సెంటర్ లు నిర్వహిస్తుండడం, పాథోలజిస్టుల సర్టిఫికెట్లతో డయాగ్నస్టిక్ సెంటర్‌లు కొనసాగుస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఏదైన డయాగ్నిస్టిక్ సెంటర్‌లలో తప్పుడు రిపోర్టులు ఇచ్చినా.. అనుమతులు లేకున్నా.. నిపుణులు కాకపోయినా పరీక్షలు నిర్వహిస్తుంటే ఫిర్యా దు చేయాలని వైద్య ఆరోగ్యశాఖాధికారులు సూచిస్తున్నారు. తీరా ఫిర్యాదు చేస్తే కాలం వెళ్లదీస్తూ సదరు డయాగ్నస్టిక్ సెంటర్‌లపై చర్యలకు వెనకడుగు వేస్తున్నారు. ఇలాంటివి జిల్లాలో అనేకం ఉన్నాయనే విమర్శలు ఆయా బాధితుల నుంచి వినిపిస్తోంది.

ఫీజుల పట్టిక అంతంత మాత్రమే

ఏ డయాగ్నస్టిక్ సెంటర్లలో ఏ వైద్య పరీక్షకు ఎంత ఫీజు వసూలు చేస్తున్నారో తెలిపే బోర్డు ఉండాలి.

(మిగతా 8వ పేజీలో)

తెలంగాణ కోసం తన జీవితాన్ని

అంకితం చేసిన త్యాగశీలి జయశంకర్

• కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



నివాళ్లు అర్పిస్తున్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి ప్రొఫెసర్ జయశంకర్ అని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన తెలంగాణ సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఆచార్య జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యావంతుడైన ఆయన తెలంగాణ సమాజానికి జరుగుతున్న అన్యాయాలను చూసి చెలించి అన్ని దశల తెలంగాణ ఉద్యమాలలో క్రియాశీలకంగా పాల్గొని తన రచనలు, ప్రసంగాల ద్వారా తెలంగాణ సమాజాన్ని తట్టి లేపి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా వేలాదిమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మార్గదర్శకంగా నిలిచారని ఆయన అడుగుజాడల్లో తెలంగాణ సమాజ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, కలెక్టరేట్ ఏవోఅహ్మద్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, టీఎన్జీవో, టీజీవో నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు ప్రవేశపెట్టాలి

కామారెడ్డి టౌన్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తు బుధవారం విద్యార్థిసేన ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వినయ్‌కుమార్ మాట్లాడుతూ అన్ని సదుపాయాలు ఉన్న ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఇంకా పీజీ కోర్సులు అందుబాటులో లేని అన్నారు. వృత్తి నైపుణ్య కోర్సులను అందిస్తే ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని తెలిపారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు నగరాలకు వెళ్లి చదవలేని పరిస్థితిలో ఉన్నందున ప్రభుత్వం కోర్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శివప్రసాద్, శేఖర్,వెంకటేష్, రాహుల్, అంజి,దేవిక, శరణ్య,రమ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్‌లు అమలు చేసి తీరాలి

• ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ



మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

కామారెడ్డి టౌన్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం, కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీలో తీర్మానం చేశారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ తెలిపారు. బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసి అసెంబ్లీలో తీర్మానంతో గవర్నర్‌కు పంపారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ అనేది మతాలకు అనుగుణంగా కాకుండా వెనుకబడిన వారికి మాత్రమే వర్తింప చేసే విధంగా ఉందని అన్నారు. బీసీ రిజర్వేషన్‌పై పోరాడుతున్న రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున్‌ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌లకు ధన్యవాదాలుతెలుపుతున్నానని అన్నారు.



దోమకొండ భవిత సెంటర్‌ను పరిశీలిస్తున్న ఉషారాణి

ఫిజియోథెరపీ చికిత్సకు

విద్యార్థులు హాజరయ్యేలా చూడాలి

• రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకురాలు ఉషారాణి

దోమకొండ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): భవిత సెంటర్‌లో నిర్వహించే ఫిజియోథెరపీ చికిత్సకు విద్యార్థులు హాజరయ్యేలా వారి తల్లిదండ్రులతో మాట్లాడి అవగాహన కల్పించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకురాలు ఉషారాణి అన్నారు. బుధవారం దోమకొండ మండల కేంద్రంలోని భవిత సెంటర్‌ను ఆమె పరిశీలించారు. భవిత సెంటర్‌లో మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భవిత కేంద్రానికి వచ్చే వారికి సరైనా సౌకర్యాలను కల్పించి తప్పకుండా ఫిజియోథెరపీ చికిత్స తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమలంలో జిల్లా సెక్టోరియల్ అధికారులు నాఘవేందర్, సుఖన్యా, ఎంఈవో విజయ్‌కుమార్, శివరాం మందిర్ పాఠశాల హెచ్‌ఎం పన్యాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు నేలకొరిగిన మొక్కజొన్న పంట

తాడ్వాయి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలో మంగళవారం బుధవారం కురిసిన భారీ వర్షాలకు పలు గ్రామంలోని మొక్కజొన్న పంటలు నేలకొరిగాయి. కంకి వేసే సమయంలో నేలకొరకడంతో అపార నష్టం వస్తుందని రైతులు అంటున్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులు పరిశీలించి పంట నష్ట నివారణ వేయాలని రైతులు అంటున్నారు.

పేదలు, కార్మికుల పక్షాన పోరాటం చేసేది కమ్యూనిస్టులే..



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాంబశివరావు

- మత రాజకీయాలు చేస్తున్న బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలి
- కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చుపెట్టారు
- దోచుకున్నది ఎవరైనా కక్కించేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కామారెడ్డి టౌన్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): పేదలు, కార్మికుల పక్షాన పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా మూడో మహాసభలు జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు సంఘంలో నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. కమ్యూనిస్ట్ పార్టీ ఎప్పుడు అధికారం కోసం పాకులాడలేదని, నీతిగా, నిజాయితీగా ఉన్న పార్టీలు మనుగడ సాధిస్తాయని అన్నారు. అధికారమే కావాలనుకుంటే కమ్యూనిస్టు పార్టీ ఉండేది కాదన్నారు. ఒకప్పుడు దేశాన్ని ఏలిన పార్టీలు ఇప్పుడు లేవని అధికారంలో ఉంటేనే అవి ఉంటాయని లేకపోతే ఉండవన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులు, కర్షకులకు అన్యాయం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు మద్దతు ప్రకటిస్తున్నాయని అన్నారు. మత రాజకీయాలు చేస్తున్న బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్మికుల చట్టాలు తొలగిస్తున్నందుకు బీజేపీ ఓటు వేయాలని అని ప్రశ్నించారు. బీజేపీ చూపు ప్రజల మీద చిత్తం చెప్పుల మీద ఉంటుందని అన్నారు. కొండను ఢీకొట్టాలంటే చిన్నచిన్న వాటితో స్నేహం చేయాలన్నారు. కమ్యూనిస్టులకు బీజేపీ పెద్ద శత్రువని, కాంగ్రెస్ చిన్న శత్రువని అన్నారు. అందుకే బీజేపీపై పోరాటం చేస్తున్న చిన్న శత్రువైన కాంగ్రెస్‌తో కలిశామన్నారు. ఈ కలయిక ఎప్పటికీ ఉంటుందో లేదో అనేది కాలమే నిర్ణయిస్తుందని తెలిపారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చు పెట్టారని ఎవరి సొమ్ము ఎవరు అనుభవించారని ప్రశ్నించారు. ప్రజలు ఓట్లేసి రాష్ట్రాన్ని అప్పగిస్తే లక్ష కోట్లుపెట్టి నిర్మించిన ప్రాజెక్ట్‌కు దిక్కూ మొక్కు లేదన్నారు. అందులో వేల కోట్లు తిన్న అధికారులు దొరికారని అన్నారు. అధికారులే వేల కోట్లు తింటే వారితో పని చేయించిన వారు ఎంతతిని ఉంటారోనని అన్నారు. ప్రజల డబ్బులు దోచుకునేది బీజేపీ అయిన, కాంగ్రెస్ అయిన, బీఆర్ఎస్ అయిన కొట్లాడి వారి నుంచి కక్కించేది మాత్రమే కమ్యూనిస్టు పార్టీలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇబ్బందులు కలిగించొద్దు

రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ సెక్రెటరీ వీపీ. గౌతమ్



బస్వాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న దృశ్యం

భిక్కనూరు/దోమకొండ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇళ్లు మంజూరైనా లబ్ధిదారులకు ఇంటి నిర్మాణాల్లో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ సెక్రెటరీ వీపీ. గౌతమ్ అన్నారు. బుధవారం భిక్కనూరు మండల కేంద్రంతో పాటుగా మండలంలోని బస్వాపూర్ గ్రామం, దోమకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక, స్టీల్, ఇటుక, సిమెంట్, రాయి ధరలు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని దీంతో ప్రభుత్వం ఇస్తున్న డబ్బుల కంటే ఎక్కువ ఖర్చు అవుతుందని లబ్ధిదారులు సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు ఇసుక ఫ్రీ అందేలా చూడాలని, ఇటుక, స్టీల్ విక్రయదారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇళ్లకు తక్కువ ధరకు ఇచ్చేలా చూడాలన్నారు. కాగా వీపీ గౌతమ్‌కు కలెక్టర్ జిల్లా ముఖద్వారం బస్వాపూర్ వద్ద స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్‌నాయక్, జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి, హౌసింగ్ డీఈ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

అల్బెండజోల్ మాత్రలను అందరికి అందేలా చూడాలి

కామారెడ్డిటౌన్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): అల్బెండజోల్ మాత్రలను జిల్లాలోని 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలు అందరికి అందేలా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్‌నాయక్ అన్నారు. బుధవారం ఆయాశాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈనెల 11 న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చేపట్టే మాత్రల పంపిణీలో ప్రతి ఒక్కరు వేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు నులిపురుగుల వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ విజయలక్ష్మీ,డీఈవోరాజు, మెప్మాపీడీ శ్రీధర్‌రెడ్డి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

బీసీ రిజర్వేషన్ నిరసనలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

కామారెడ్డి టౌన్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 42 శాతం బీసీ రిజర్వేషన్‌ల కోసం చేపట్టిన భారీ నిరసన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య,ఉద్యోగ, పాలన ఇలా అన్ని రంగాలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు ఇవ్వడం అత్యవసరమని అన్నారు.బీసీల పక్షాన కాంగ్రెస్ పోరాటం చేస్తుందని కేంద్రంలోని బీజేపీ రిజర్వేషన్‌లు అమలుచేసి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

పోచారం ప్రాజెక్టు నీటి విడుదల

• రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలి
• జిల్లా నీటి పారుదల శాఖ ఎస్సీ మల్లేష్



నీటిని విడుదల చేస్తున్న జిల్లా నీటి పారుదల శాఖ ఎస్సీ మల్లేష్

నాగిరెడ్డిపేట, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ పంటల సాగు కోసం పోచారం ప్రాజెక్టు నీటిని బుధవారం నీటి పారుదల శాఖ అధికారులు విడుదల చేశారు. జిల్లా నీటి పారుదల శాఖ ఎస్సీ మల్లేష్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డిలు ఆయకట్టు పరిధిలోని ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి ప్రాజెక్టు వద్ద ప్రత్యేక పూజలు చేసి ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. ప్రధాన కాలువ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 20.5 అడుగులు కాగా (1.820 టీఎంసీలు) ప్రస్తుతం ప్రాజెక్టులో 17 అడుగుల (1.244) టీఎంసీలు) నీరు నిల్వ ఉంది. దీంతో నీటిపారుదల శాఖ అధికారులు ఖరీఫ్ పంటల సాగు కోసం ఆయకట్టు భూముల రైతులకు నీరందించేందుకు ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాలకు చెందిన 10,500 ఎకరాల సాగు భూములకు ప్రస్తుత ఖరీఫ్‌లో పంట సాగు కోసం నీటిని అందిస్తున్నట్టు, ఆయకట్టు రైతులు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని జిల్లా నీటిపారుదల శాఖ ఎస్సీ మల్లేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి, డీఈ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ శ్రీనివాస్ రావు, ఏఈ, అక్షయ్ కుమార్, ఏవో సాయి కిరణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, నాయకులు రామచంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిష్టయ్య, ఇమామ్, మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఎరువుల ధర పట్టికను ఏర్పాటు చేయాలి



నీలాలో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్

రెంజల్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): ప్రతి వ్యవసాయ సహకార సంఘాల వద్ద ఎరువుల విక్రయ కేంద్రం వద్ద ధరల పట్టిక బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ అన్నారు. బుధవారం మండలంలోని నీలా, సాటాపూర్ గ్రామాలలో యూరియా, ఇతర ఎరువులను తనిఖీ చేశారు. ఎరువుల యొక్క వివరాలను పట్టిక రూపంలో ఏర్పాటు చేయాలని మందుల స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి సిద్దిరామేశ్వర్, సొసైటీ కార్యదర్శి రాందాస్, సిబ్బంది తదితరులున్నారు.

ఎడపల్లి : ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న యూరియాను ఎవరైనా పౌల్ట్రీఫాంలలో వాడినట్లు తెలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ అన్నారు. బుధవారం పోచారం గ్రామ శివారులో గల మొహమ్మద్ నయీం యొక్క బ్రాయిలర్ పౌల్ట్రీఫాంను తనిఖీ చేశారు. మండల వ్యవసాయ అధికారి సిద్ది రామేశ్వర్ ఉన్నారు.

బిడ్డకు తల్లి పాలే అమృతం

కమ్మర్‌పల్లి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : బిడ్డలకు తల్లిపాలే అమృతం లాంటివని తల్లి పాలు పిల్లలకు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగహంస అన్నారు. బుధవారం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిద సెంటర్ల అంగన్‌వాడి టీచర్లు ఆశావర్కర్‌లు తల్లులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లి నుంచి వచ్చే ముర్రిపాలు తాగించాలని ఈ పాలు పిల్లలకు ఎంతో శ్రేష్టమైనవని ఆర్మూర్ ఐసీడీఎస్ సూపర్ వైజర్ సునంద అన్నారు. బుధవారం మండలంలోని అర్గుల్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునంద మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లినుంచి వచ్చే ముర్రిపాలు తాగించడం వల్ల పుట్టిన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు ఉషారాణి, స్వరూప, రోజా, గీతా, ఆయాలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్‌ను కలిసిన అధికారులు

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో పలువురు అధికారులు సబ్‌కలెక్టర్ అభిగ్యాన్ మాళ్వియాను కలిసి అభినందించారు. ఇటీవల ఆర్మూర్ సబ్‌కలెక్టర్‌గా నియామకమైన అభిగ్యాన్ మాళ్వియాను మున్సిపల్ కమిషనర్ రాజు, ఎంఈవో రాజగంగారాంలు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకెను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఇటీవల సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సబ్‌కలెక్టర్ అభిగ్యాన్ మాళ్వియాను కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ కమిటీ ఆధ్వర్యంలో పట్టుశాలువా, పూలబొకేతో సన్మానించారు. సబ్‌కలెక్టర్‌ను సన్మానించిన వారిలో మీడియేషన్ ప్రతినిధులు లయన్ నివేదన్ గుజరాతి, బాబా గౌడ్‌లు ఉన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటోడ్రైవర్

ముప్కాల్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం నుంచి ఎల్కటూర్ వెళ్తున్న ఒక ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలి సెల్‌ఫోన్‌ను మర్చిపోయింది. దీంతో సెల్‌ఫోన్‌ను గమనించిన ఆటోడ్రైవర్ ఆడపల్లి భూమేశ్వర్ రెంజర్లకు చెందిన ప్రయాణికురాలికి సెల్‌ఫోన్‌ను అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు.

జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

బోధన్/ముప్కాల్/ఆర్మూర్‌టౌన్/కమ్మర్‌పల్లి/ఎడపల్లి/నవీపేట, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ సాధన కోసం అహర్నిశలు కృషిచేసిన ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీపీవో పద్మ వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర చాలా కీలకమనిమన్నారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు. విశ్వకర్మ భవనంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర స్వర్ణకార సంఘం కార్యదర్శి మారోజు సుధాకర్ చారి, విశ్వకర్మ కోశాధికారి రమణ చారి, స్వర్ణకార సంఘం అధ్యక్షులు హన్మాండ్లు చారి, కోశాధికారి నారాయణ చారి, కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

● **ప్రొఫెసర్ జయశంకర్ జయంతి**

ముప్కాల్ : ముప్కాల్, బాల్కొండ మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలి, మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో బట్టు రాజేశ్వర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, మేనేజర్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శేఖర్, ఏఈ కిరణ్, అకౌంటెంట్ విజయ్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని జిరాయత్ నగర్ లో జయశంకర్ జయంతిని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంగామోహన్ చక్రు, సంఘ సభ్యులు వడ్ల నర్సింలు, హన్మాండ్లు, నూనే సుదర్శన్, శివలింగం, పట్వారి తులిసి , సురేష్, రమనయ్య పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : కమ్మర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంపీడీవో రాజా శ్రీనివాస్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీవో సదాశివ్ పాల్గొన్నారు.

ఎడపల్లి : మండలంలోని పోచారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర సాధన సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పోచారం గ్రామస్థులు గైని సాయిలు, అశోక్ ముదిరాజ్, అల్వాల శ్రీను, పాల్గొన్నారు.

నవీపేట : మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో నాగనాథ్, ఎంపీవో రామకృష్ణ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో వేలంపాట

ఎడపల్లి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జానకంపేట గ్రామ శివారులో గల శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఈనెల 23వ తేదీ శనివారం అమావాస్య పర్వదినాన దుకాణాల నిర్వహణకు ఆలయ అధికారులు వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో కొబ్బరికాయలు, నవదాన్యాలు, పూజా సామగ్రి దుకాణాల నిర్వహణ కోసం నిజామాబాద్‌కు చెందిన జి.సురేష్ 48 వేలకు దక్కించుకోగా, లడ్డు, పులిహోర నిర్వహణకు నిజామాబాద్‌కు చెందిన జి.నితిన్ 42 వేలకు, జానకంపేట గ్రామానికి చెందిన నీలం సుమన్ 5,500 వందల రూపాయలకు సైకిల్ స్టాండులను వేలంపాటలో దక్కించుకున్నట్లు ఆలయ ఈఓ వేణు తెలిపారు

తెరుచుకున్న పాఠశాల గది తలుపులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రుద్రూరు, ఆగస్టు6(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గత ఏడాదికాలంగా తాళం వేసి ఉన్న తరగతి గది తలుపులు బుధవారం తెరుచుకున్నాయి. "కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. గదుల కొరతకు మూలం" అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో మంగళవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వెంటనే సంబంధిత కాంట్రాక్టర్‌ను పిలిపించి తరగతి గదిలో ఉన్న సామగ్రిని ఖాళీ చేయాలని సూచించారు. త్వరలోనే పాఠశాల గదిని అందుబాటులో తీసుకువస్తామని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం

బోధన్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం బోధన్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అధ్యక్షులుగా ఎస్ఎం.నాగేశ్వర్ రావు, జనరల్ సెక్రెటరీగా వి.సత్యనారాయణ, ఫైనాన్స్ సెక్రెటరీ సీహెచ్ దావులు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా మురహరి, వైస్ ప్రెసిడెంట్‌గా మువ్వ విజయలక్ష్మి, ఎండీ ఇస్మాయిల్, జాయింట్ సెక్రెటరీగా కుశాల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ముప్పాల పాపారావు, పబ్లిసిటీ సెక్రెటరీగా ముత్తన్న, కౌన్సిల్ మెంబర్‌గా వెంకటేశం, వీరాగౌడ్‌లతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న నాయకులు

వేల్పూర్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ఢిల్లీలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో వేల్పూర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ధర్నాలో పాల్గొన్న వారిలో బాల్కొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అడవల ఆత్మరావు, వేల్పూర్ సొసైటీ వైస్ చైర్మన్ బైరి శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

● **ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ**



అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ

బోధన్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, నూతన చట్టాలు అమలులోకి వచ్చాయని ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని మిమ్స్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు. యువత తప్పకుండా ట్రాఫిక్ నియమాలు, నియమ నిబంధనలు పాటించాలని, ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. వాహనపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ వెంట ఉంచుకోవాలన్నారు. ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలన్నారు. సైబర్ సురక్షిత జాతీ య భద్రత అని పేర్కొన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్ మోసాలు పెరిగాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, పట్టణ సీఐ వెంకట నారాయణ, మిమ్స్ కళాశాల యాజమాన్యం రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాము

వేల్పూర్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ నిషేధంపై మోర్తాడ్ ఎస్సై రాము అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సెల్‌ఫోన్లకు, మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు. విద్యార్థులు లక్ష్యాలను ఏర్పర్చుకుని పట్టుదలతో చదివి రాణించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శివాజీ పాల్గొన్నారు.

నవీపేట : మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో బుధవారం సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ క్రైమ్‌పై విద్యార్థులు తమ తల్లిదండ్రులు, చుట్టు పక్కల వారికి వివరించి చెప్పాలని పోలీసులు పేర్కొన్నారు. ఏపీకే ఫైల్స్, డిజిటల్ అరెస్ట్, ఓటీపీ మోసాల గురించి అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ వినయ్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదితరులున్నారు.

యూరియా కొరత లేకుండా చూడాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

నవీపేట, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ కోరారు. బుధవారం మండలంలోని ధర్మారంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ సీజన్‌కు సంబంధించిన యూరియా రాష్ట్రానికి సక్రమంగా పంపించకపోవడంతో కొరత ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవేందర్ సింగ్, సాయిలు, ఒడ్డెన్న, శ్రీనివాస్, పోశెట్టి పాల్గొన్నారు.

కస్తూర్బాలో ఇంగ్లీష్ బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

కోటగిరి,ఆగస్టు8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో 2025-26 సంవత్సరానికి గాను ఇంగ్లీష్ బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కస్తూర్బా పాఠశాల ఇన్‌చార్జి సవిత రాణి తెలిపారు. బీఏ, బీఎస్సీ, బీఎడ్ సెకండ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ తప్పనిసరి ఉన్న వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ నెల 10వ తేది లోపు దరఖాస్తులను తమ కార్యాలయంలో అందించాలని ఆమె కోరారు.

క్రైం సమాచారం

కోటగిరిలో వెలిసిన ఇసుక డంప్‌లు



కోటగిరిలో ఓ చోట ఇసుక డంప్ చేసిన దృశ్యం

కోటగిరి,ఆగస్టు6(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని పలు గ్రామాలలో ఇసుక డంప్‌లు వెలిశాయి. పొతంగల్ మంజీర నది నుండి ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుకను తరలించి డంప్‌లు చేస్తున్నారు. మండల కేంద్రంలోని పలు రైస్‌మిల్‌లతో పాటు కొత్తపల్లి గ్రామంలోనూ పలు చోట్ల డంప్‌లు దర్శనం ఇవ్వడంతో స్థానికులు రెవెన్యూ, పోలీసు అధికారులకు సమాచారం అందించారు. ఇసుక డంప్‌లను సీజ్ చేయడంతో పాటు ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేయాలని ప్రజలు కోరుతున్నారు.

రుద్రూర్‌లో..



నిల్వ ఉంచిన ఇసుక డంప్

రుద్రూరు,ఆగస్టు6(ఆంధ్రజ్యోతి): రుద్రూర్ మండలం రాయకూర్ క్యాంప్ గ్రామంలోని డైరీ ఫామ్ వద్ద ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక డంప్‌లు నిల్వ చేశారని, ఇసుకాసురుల ఇష్టారాజ్యం, అక్రమంగా ఇసుక డంప్‌లు ఉన్నాయన్న సమాచారంతో మంగళవారం రాత్రి డైరీ ఫామ్‌లో సుమారు 16ట్రాక్టర్‌ల అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్‌లను తహసీల్దార్ తారాబాయి, ఎస్ఐ సాయన్న తమ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి అక్రమ ఇసుక డంప్‌లు, ఒక టిప్పర్‌ను సీజ్ చేసి ఇసుకను తహసీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్

రెంజల్,ఆగస్టు6(ఆంధ్రజ్యోతి): ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. బుధవారం హంగర్గ శివారు వాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను నీలా గ్రామ శివారులో పట్టుకుని డ్రైవర్ దుమారే శుభం, ట్రాక్టర్ ఓనర్ దుమారే భీంరావుపైన కేసు నమోదు చేసి తదుపరి విచారణ కోసం మైన్స్ అధికారులకు అప్పగిస్తామని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

మద్నూర్ : డోంగ్లి మండలంలోని సిర్పూర్ మంజీరా వాగు నుంచి తెల్లవారు జామున అనుమతులు లేకుండా ఇసుకను ట్రాక్టర్లతో తీసుకెళ్తుండగా డోంగ్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా పట్టుకొని తహసీల్దార్ కార్యాలయంలో ఉంచారు. గత కొన్ని రోజులుగా రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు సిర్పూర్ మంజీరా వాగు ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. ఈ విషయమై బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆదేశాల మేరకు తెల్లవారు జామున తనిఖీలు నిర్వహించి రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు వెల్లడించారు.

ఇద్దరి బైండోవర్

నవీపేట,ఆగస్టు6(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాళేశ్వర్‌కు చెందిన కిషన్, శ్రీకాంత్ అనే ఇద్దరిని మంగళవారం సాయంత్రం తహసీల్దార్ వెంకట రమణ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందని ఎస్ఐ వినయ్ తెలిపారు. ఇటీవల గ్రామ శివారులోని వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలించడంతో వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందని ఎస్ఐ వివరించారు.

జీవితంపై విరక్తి చెంది వృద్ధురాలి ఆత్మహత్య

రెంజల్,ఆగస్టు6(ఆంధ్రజ్యోతి): మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన పోతరాజు చిన్న గంగామణి(57)అనే వృద్దురాలు ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందిందని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుండి కడుపు నొప్పి భరించలేక జీవితంపై విరక్తి చెందిన ఆదివారం ఇంట్లో దూలానికి చీరతో ఉరి వేసుకుందని, బుధవారం ఇంట్లో నుండి దుర్వాసన రావడంతో తన కూతురి దేవ గంగామణి వెళ్లి చూడగా ఇంట్లో దూలానికి చీరతో ఉరి వేసుకుని మృతి చెంది ఉండడంతో పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించి కూతురు దేవ గంగామణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి జైలు

కామారెడ్డిటౌన్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి రెండు రోజుల జైలుశిక్షతో పాటు రూ.200 జరిమానాను న్యాయమూర్తి విధించినట్లు ఎస్‌పీ రాజేష్‌చంద్రతెలిపారు. కామారెడ్డి పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పశ్చిమబెంగాల్ రాష్ట్రం బైద్యాపూర్‌కు చెందిన డెకరేషన్ పనులుచేసే డెకల్‌మెతే, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం డోమఖాస్‌కు చెందిన పెయింటింగ్ పనులు చేసే రవీంద్రచౌహాన్‌లను కోర్టులో హాజరుపరుచగా న్యాయమూర్తి చంద్రశేఖర్ ఇద్దరికి రెండురోజుల జైలుశిక్ష వేశారని తెలిపారు.కుటుంబసభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనం నడపవద్దని మీ తప్పిదం వలన ఇతరుల ప్రాణాలు పోవచ్చని ఎస్‌పీ తెలిపారు.

బరంగేడ్గిలో వ్యక్తి అదృశ్యం

బీర్కూర్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామానికి చెందిన మారేపల్లి బాల్‌గొండ అనే వ్యక్తి అదృశ్యం అయినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామానికి చెందిన బాల్‌గొండ అనే వ్యక్తి తాగుడికి బానిసయ్యాడు. 2025 జూలై 31నరాత్రి అతిగా మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. రోజు మద్యం సేవించవద్దని, ఆరోగ్యం పాడవుతుందని బాల్‌గొండను అతడి కుమారుడు గంగొండ సముదాయించాడు. దీంతో బాల్‌గొండ హర్ట్ అయ్యాడు. రాత్రి అందరూ నిద్రపోయారు. ఆగస్టు 1న ఉదయం లేచి చూసేసరికి బాల్‌గొండ కనిపించలేదు. అతడి ఆచూకి కోసం కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికారు. అయినా అతడి ఆచూకి లభించలేదు. దీంతో బుధవారం బాల్‌గొండ కుమారుడు గంగొండ బీర్కూర్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని తన తండ్రి కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

బాన్సువాడలో పేకాట స్థావరంపై దాడులు

బాన్సువాడటౌన్ , ఆగస్టు 06 (ఆంధ్రజ్యోతి) : బాన్సువాడ పట్టణంలో ఓ పేకాట స్థావరంపై మంగళవారం రాత్రి పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి వారి నుండి 13300 రూపాయల నగదు , 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌హెచ్‌వో అశోక్ తెలిపారు.

ఫసల్‌బీమా యోజన పథకం అమలు చేయాలని వినతి



పొతంగల్‌లో వ్యవసాయ అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

కోటగిరి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు కల్లూరి హన్మాండ్లు డిమాండ్ చేశారు. పొతంగల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన, ఎండిపోయిన తుఫాన్ కారణంగా పంట నష్టం పెరిగితే రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైన రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్‌బ్యాగుల పంపిణీ



బస్వాపూర్‌లో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కోటగిరి,ఆగస్టు6(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం కోనేరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. మండలంలోని బస్వాపూర్, హరిలాల్ తండా, కోటగిరి ప్రాథమిక పాఠశాలల్లో పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రకాష్ పటేల్, నవీన్, మహేష్, రాజు, నితిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి



కోటగిరిలో భూభారతి దరఖాస్తులను పరిశీలిస్తున్న దృశ్యం

కోటగిరి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. కోటగిరి తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం సబ్ కలెక్టర్ తనిఖీ చేశారు. భూభారతి దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. తహసీల్దార్ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, మిగత వాటిని ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. తహసీల్దార్ గంగాధర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి సహాయం

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 10వ వార్డు కెనాల్‌కట్టపై గల నిరుపేద కుటుంబానికి లయన్స్‌క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటీవల కుటుంబానికి పెద్ద అయిన హిమాలి అనే మహిళ మృతి చెందడంతో విష యం తెలుసుకున్న లయన్స్‌క్లబ్ సభ్యులు 50 కిలోల బియ్యంతో పాటు కొంత నగదును కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ గ్రీన్ అధ్యక్షుడు ఆకుల రాజు, దాసరి గోపి కృష్ణ, శ్రీను, రాజేష్, నసిరోద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును సందర్శించిన విద్యార్థులు

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని కొటార్మూర్‌లో గల డంపింగ్ యార్డును క్రిష్ణవేణి పాఠశాల విద్యార్థులు బుధవారం సందర్శించారు. వందల రోజుల ప్రణాళికలో భాగంగా తడిపొడి చెత్తతో ఎరువులు ఎలా తయారు చేస్తారో మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. తమ ఇంటివద్ద తడిపొడి హానికరమైన చెత్తను వేరుచేసి మున్సిపల్ చెత్తబండికి ఇచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేందర్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, సీనియర్ అసిస్టెంట్ శేఖర్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విదార్థులు పాల్గొన్నారు.


ఆసుపత్రి ముందు ధర్నా చేస్తున్న పశుపోషకులు

పెద్దకొడప్‌గల్ పశువుల ఆసుపత్రి ఎదుట
పశు పోషకుల ధర్నా

- పశు ఆసుపత్రికి వైద్యులు రావడం లేదని ఆందోళన
- ప్రయివేట్ వైద్యంతో ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన
- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

పెద్దకొడప్‌గల్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మూగజీవాలకు జబ్బు సోకితే వైద్యం చేసే వారు కరువయ్యారని, పశు ఆసుపత్రికి వైద్యులు రాక వైద్యం అందడం లేదని పశుపోషకులు బుధవారం పశుఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. పెద్దకొడప్‌గల్ పశువుల ఆసుపత్రికి వైద్యులు ఉన్నా విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో తమ జీవాలకు వైద్యం అందడం లేదని ఆగ్రహించారు. గత కొద్దినెలల కిందట కొత్తగా పశువైద్యాధికారి నియామకమయ్యారని, అయితే సదరు వైద్యాధికారి అడపదడపా ఆసుపత్రికి వచ్చి వెళ్తున్నాడే తప్ప అందుబాటులో ఉండడం లేదని ఆరోపించారు. దీంతో తమ పశువులకు వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో సమయంలో జీవాలకు అత్యవసర చికిత్స కోసం ఆసుపత్రికి వస్తే వైద్యుడు లేకపోవడంతో తమ పశువులు మరణిస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం జీవాలకు సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్న వైద్యుడు ఒక్క రోజు కూడా అందుబాటులో ఉండక తాము ప్రయివేట్‌లో వైద్యం చేసుకునే పరిస్థితి దాపురించిందని, దీంతో తాము ఆర్థికంగా నష్టపోతున్నామని అన్నారు. ఇక వైద్యుడిని కనీసం ఆసుపత్రికి ఎప్పుడు వస్తారని అడిగినా సమాధానం ఉండదని, ఈ ఆసుపత్రిలో కేవలం ఒక ఓఎస్‌ను ఉంచడం వలన జీవాలకు సరైన వైద్యం అందడం లేదని వాపోయారు. గత వేసవికాలంలో కూడా ఇతర మండలాలలో పశువైద్య శిబిరాలు నిర్వహించిన మండలంలో మాత్రం ఎటువంటి శిబిరాలు నిర్వహించలేదని, కనీసం పశువులకు వ్యాధులు రాకుండా సలహాలు అందజేసిన ఘటనలు లేవని తెలిపారు. ఈ విషయంపై జిల్లాధికారులు స్పందించి వైద్యుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు.


మెండోరలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు


అసంపూర్తిగా మిగిలిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లు

డబుల్ ట్రబుల్

- మెండరలో 60 ఇళ్లు మంజూరు
- ఏళ్లు గడిచిన ముందుకు సాగని పనులు
- నాణ్యత ప్రమాణాలు పట్టని కంట్రాక్టర్లు
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు

మెండోర, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): నిరుపేద కుటుంబాలకు రెండు పడకల గదులు ఇళ్లు కట్టి ఇవ్వాలని గత ప్రభుత్వం సంకల్పించినా అది నెరవేరలేదు. అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంతో ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి నాటి నుంచి నేటి వరకు కనిపించడం లేదు. నేటికీ నేటికి డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులు మందుకు సాగడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇస్తామని ప్రభుత్వం చెప్పి ఏళ్లు గడిచినా నిర్మాణాలు పూర్తికావడం లేదు. దీంతో పేదోడి సొంతింటి కల నెరవేరేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం 24 మే 2017లో 60 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి నాడు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నాటి నుంచి నేటి వరకు నత్తనడకన పనులు జరుగుతున్నాయని మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు వాపోతున్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం జరిగేటప్పుడు అధికారుల పర్యవేక్షణలో లేకపోవడంతో పనుల్లో నాణ్యత లోపిస్తోందని, ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. రాబోయే వానాకాలంలో అవి ఎప్పుడు కూలుతాయో తెలియని దుస్థితి నెలకొంది. ఈ విషయాన్ని అధికారులు, పాలకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం డబుల్ బెడ్‌రూం నిర్మాణాలు మధ్యలోనే అసంపూర్తిగా వదిలేశారు. ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ముందుకు సాగని పనులు

మెండోర మండలంలోని గత ప్రభుత్వం 60 ఇళ్లను మంజూరు చేసింది. మంజూరైన వాటిని మండలకేంద్రంలో నిర్మాణ పనులు చేపట్టింది. ఏళ్లు గడిచినా ఇళ్ల పనులు ముందుకు సాగని దుస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్ స్లాబ్ గోడలు కలర్‌లు మాతర్మే పూర్తి చేఆరు. మిగతా పనులు నిలిపి వేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు అటువైపు కనీసం చూడడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఉన్నవారికి సొంత స్థలం ఉంటే ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని ఎన్నికల ముందు హామీ ఇవ్వడంతో అందిరి దృష్టి అటు మళ్లిందని, గ్రామాల్లో ఉన్న పేదలు కలలు కన్నా డబుల్‌బెడ్ రూం ఇళ్లు కలగానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం పేదలు చేస్తున్నారు. పూర్తైన పనుల్లో కూడా అధికారులు సరైన నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో అవి పగుళ్లు ఏర్పడి శిథిలావస్థకు చేరుకున్నాయని పలువురు మండిపడుతున్నారు. ఎప్పుడూ కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకుల నిర్మాణ దశలోని ఇళ్లను పూర్తిచేసి ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు కేటాయించాలని స్థానిక ప్రజలు కోతున్నారు.

పాలకుల అలసత్వం వల్లే పనులు ఆగాయి

● మార ముత్యంరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు



పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతోనే డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచి పోయాయి. గత ప్రభుత్వహయాంలో నిర్మాణాలు చేపట్టినా పనులు పూర్తి చేయలేదు. క్షేత్ర స్థాయిలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే సంబంధిత అధికారులు పనులను ఆలస్యం చేశారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి గూడు లేని ప్రతీ పేద కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.


అసోసియేట్ పోఫెసర్లుగా పదోన్నతి పొందిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

అసోసియేట్ ప్రొఫెసర్లుగా ఇద్దరికి పదోన్నతి

ఎల్లారెడ్డి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ, తెలుగు అధ్యాపకులు డాక్టర్ శంకరయ్యలకు అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ దేవసేన బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో అధ్యాపక బృందం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల నుంచి ఇద్దరికి పదోన్నతి పొందడం ఆనందంగా ఉందన్నారు. హర్షనీయమని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం చంద్రకాంత్, సమన్వయకర్త శివకుమార్, అధ్యాపకులు అమరేశం ప్రభాకర్ రావు, నాగనికా, అరుణ్‌కుమార్, సిద్ధురాజు, గంగారెడ్డి కృష్ణా ప్రసాద్, కిరణ్ సంతోష్ శివకుమార్ పాల్గొన్నారు.

ప్రతీ హిందూవు భక్తిమార్గంలో నడవాలి

- శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ మంగి రాములు మహరాజ్


సాబయ్య గుడి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంగి రాములు మహరాజ్

నందిపేట, ఆగస్టు6 (ఆంధ్రజ్యోతి): ప్రతీ హిందూవు భక్తి మార్గంలో నడవాలని శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీమంగి రాములు మహరాజ్ అన్నారు. బుధవారం నందిపేట మండలకేంద్రంలోని కొత్త బైపాస్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న సాంబయ్య (శివుడు)గుడికి వేద పండితుల మధ్య మంగి రాములు మహరాజ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మహరాజ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ఐక్యంగా ఏర్పడి విరాళాలతో ఆలయాలు నిర్మించడం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రతీహిందూ ఉదయం ఏదైనా దేవుడిని పూజించడం అలవాటు చేసుకోవాలన్నారు. వారంలో ఒక్క రోజైనా ఆలయాల సందర్శన చేయాలని, నిష్ఠతో పూజించాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమి టీ ప్రతినిధులు ఏర్రం మురళి, దమ్మాయి సుధాకర్, నారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ ఏర్రం చిన్న ముత్యం, వైస్‌చైర్మన్ తాటికాయల సాగర్, కార్యదర్శి ఏకేరి పెద్దముత్యం, సభ్యులు, తదితరులు న్నారు.

54 అడుగుల మట్టి గణపతి తయారీకి
అర్బన్ ఎమ్మెల్యే భూమిపూజ

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): ప్రతి యేటా నగరంలోని పోచమ్మగల్లి రవితేజ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో పూజిస్తున్న 54 అడుగుల గణపతి విగ్రహానికి బుధవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ భూమిపూజ చేశారు. తెలంగాణలో నిర్మిస్తున్న అతి పెద్ద మట్టి విగ్రహం కావడంతో నెలరోజుల ముందుగానే విగ్రహాన్ని తయారు చేయడానికి భూమిపూజ చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఆనవాయితీ కొనసాగిస్తూ అర్బన్ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవితేజ యూత్ సొసైటీ మట్టి గణపతిని ప్రతిష్ఠించి పూజిస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. నాటి బ్రిటీష్ కాలంలో భారతీయులందరిని ఏకతాటిపైకి తీసుకురావడానికి బాలగంగాధర్ తిలక్ ప్రారంభించిన మండలి పూజలు నేటికి కొనసాగుతున్నాయని అన్నారు. నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో జరుపుకొని ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్, రవితేజ యూత్ సొసైటీ అధ్యక్షుడు నీలగిరి రాజు, కన్వీనర్ కిరణ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మినారాయణ, సాయిరాం, ఆనంద్, పవన్, కార్తిక్, బాబి సింగ్, తదితరులు పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణ


విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

కోటగిరిలో విద్యార్థులకు
సైబర్ క్రైమ్‌పై క్విజ్ పోటీలు

కోటగిరి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై క్విజ్ పోటీలను నిర్వహించారు. పలువురు విద్యార్థులకు క్విజ్ పోటీలలో పాల్గొని తమ ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా పోటీలలో విజేతలకు ఎస్ఐ సునీల్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సునీల్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. అనవసరమైన లింక్‌లను ఓపెన్ చేయవద్దని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ జరిగితే తమకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్ రావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీట్, ఎప్‌సెట్‌లో మంచి ర్యాంకులు సాధించాలి

- బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రత్యేకాధికారి ఒడ్డెన్న

బీర్కూర్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రత్యేకాధికారి దాసరి ఒడ్డెన్న జిల్లా నోడల్‌అధికారి షేక్ సలాంతో కలిసి సందర్శించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి ఒడ్డెన్న మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా ప్రతిరోజూ కళాశాలకు హాజరు కావాలన్నారు. అధ్యాపకులు బోధించే పాఠ్యాంశాలను అర్థం చేసుకుంటూ బాగా చదువుకోవాలన్నారు. ఫిజిక్స్ అకాడమీ వారు నిర్వహిస్తున్న నీట్, ఎంసెట్ క్లాసులను విని మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, అధ్యాపకులు శివ, చంద్రశేఖర్, రమేష్, సత్తన్న, రంజిత్, సౌమ్య, దేవి సింగ్, సతీష్, నారాగౌడ్, సుభాష్, బాలకిషన్, రాకేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రత్యేకాధికారి ఒడ్డెన్న

గండి మాసానిపేట్ శివారులో
ఎలుగుబంటి కలకలం


ఎలుగుబంటి పాద ముద్రలు

ఎల్లారెడ్డి, ఆగస్టు6 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని గండి మాసానిపేట్లో ఎలుగుబండి సంచారం కలకలం రేపింది. వారం రోజులుగా ఎలుగుబంటి శివారు ప్రాంతంలో సంచరిస్తోందని గ్రామస్థులు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలుగుబంటి తన పిల్లతో కలిసి పొలాల్లోకి వస్తుందని, దీంతో పొలం పనులకు వెళ్లేందుకు భయపడుతున్నామని రైతులు పేర్కొంటున్నారు. దీనిపై అటవీ, పోలీస్‌శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఎలుగు బంటిని అడవిలోకి పంపిస్తాం..

వారం క్రితం కనిపించిన ఎలుగుబంటి మంగళవారం రాత్రి మళ్లీ రైతులకు కనిపించడంతో ఆందోళన చెందుతున్నారు. ఎలుగుబంటిని అటవీ ప్రాంతాల్లోకి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఎలుగుబంటి కారణంగా తాము పొలాల్లోకి వెళ్లలేకపోతున్నామని, దీంతో పనులు చేసుకోలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వెలవెలబోతున్న ‘నిజాంసాగర్’

- జలాశయంలో 4.571 టీఎంసీల నీరు
- ఎగువ ప్రాంతాల నుంచి వరద రాని వైనం
- ఆందోళనలో ఆయకట్టు రైతాంగం
- నెలలు గడుస్తున్నా పెరగని నీటి సామర్థ్యం

నిజాంసాగర్, ఆగస్టు6 (ఆంధ్రజ్యోతి): ఆరు ఉభయ జిల్లాల వరప్రదాయిని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతోంది. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా భారీ వర్షాలు కురవ లేదు. ఫలితంగా నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి చుక్క వరద నీరు రావటం లేదు. దీంతో ప్రాజెక్టు నమ్ముకున్న రైతాంగం ఆందోళనకు గురవుతోంది. నిజాంసాగర్ ప్రాజెక్టు కింద రైతులు వర్షాకాలం 1.35 ఎకరాల్లో వరిపైరు వేసుకున్నారు. ఈ వరిపై చేతికందాలంటే ప్రాజెక్టు నుంచి 8 నుంచి 10 టీఎంసీల నీటిని విడుదల చేయాల్సి ఉంటుంది. గత ఏడాది కురిసిన వర్షాలకు నిజాంసాగర్ ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నిండి రైతుల పంటలకు పుష్కలంగా నీరు అందించింది. వర్షాకాలం వరి పైరులకు నిజాంసాగర్ నుంచి నీటిని విడుదల చేయకపోగా యాసంగికి లక్షా 35వేల ఎకరాలకు సాగు నీరందించారు. యాసంగి పంటలకు 10 టీఎంసీల నీరు అందించగా మరో 2 టీఎంసీల నీరు వరికి బోధన్-నిజామాబాద్ పట్టణాలలో నివాసముండే జన సావాసం కోసం తాగునీటి కోసం విడుదల చేశారు. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టులో 4.571 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. ప్రాజెక్టు నుంఇ నీటిని విడుదల చేస్తే కేవలం నిజాంసాగర్ ప్రాజెక్టులో డెడ్ స్టోరేజ్ మాత్రమే నీరు మిగులుతుంది. వర్షాకాలం మరో నెలరోజుల గడువు ఉండడంతో వర్షాలు కురుస్తాయేమోనని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఆయకట్టు కింద బోరు బావుల కిందట 60 వేల ఎకరాలకు డోకా లేదని వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు కింద ఈ సారి వరి పచ్చని పైర్లు చూపరులను కనువిందు చేస్తున్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు ఆగస్టు, సెప్టెంబర్ మాసంలో నిండతుందని రైతులు ఎంతో ధీమాతో ఉన్నారు. నిజాంసాగర్ ఆయకట్టు రైతుల భవిష్యత్తు వర్షాధారంపైనే ఆధారపడి ఉంది.


నిజాంసాగర్ ప్రాజెక్టు


ఆయకట్టు కింద పచ్చని పైర్లతో వ్యవసాయ భూములు

మహమ్మద్‌నగర్‌లో బీజేపీ బూత్ సంపర్క్ అభియాన్

మహమ్మద్‌నగర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): మహమ్మద్‌నగర్ మండలకేంద్రంలో బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం నాయకులు బూత్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ 11సంవత్సరాల కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ మన దేశానికి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు నాయకులు వివరించారు. ఈ మేరకు ఇంటింటికి దేశ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముద్రించిన కరపత్రాలను అందజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ప్రజలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ అనీల్‌గుప్తా, మండల అధ్యక్షుడు శ్రీకాంత్, కార్యదర్శి యాదయ్య, ఉపాధ్యక్షుడు సతీష్, రాములు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పాండరి, యువ మోర్చా అధ్యక్షులు సంతోష్, కార్యదర్శి నాగరాజు, రాంప్రసాద్, సాయిబాబా, రవి, అశోక్, రాజశేఖర్, వెంకట్‌రెడ్డి, గంగి రాజు, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలు శిశువుకు శక్తినిస్తాయి

మహమ్మద్‌నగర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): తల్లి పాలు శిశువుకు సంపూర్ణ రోగ నిరోధక శక్తిని పెంచుతాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరీ అన్నారు. బుధవారం మండలంలోని తూంకీపల్లి వడ్డెర కాలనీలోని అంగన్‌వాడీలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని, తల్లికి సైతం ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. తల్లిపాలు శిశువుకు సులువుగా జీర్ణమవుతాయని, ఇన్ఫెక్షన్ నుండి రక్షిస్తాయని అన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలను బిడ్డకు పట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది ప్రభావది, రమ, తదితరులు పాల్గొన్నారు.

రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భాస్కర్

సదాశివనగర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షుడిగా మండలంలోని కుప్రియాల్ గ్రామానికి చెందిన గడీల భాస్కర్ ఎన్నికయ్యారు. బుధవారం మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు మామిండ్ల అంజయ్య చేతు మీదుగా నియామకపత్రాన్ని ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనా గడీల భాస్కర్ మాట్లాడుతూ మున్నూరు కాపు సమాజం అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. రైతు విభాగం ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య పటేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుక్క వేణుగోపాల్, జిల్లా అధ్యక్షుడు మామిండ్ల అంజయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలి

సదాశివనగర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనా లబ్ధిదారులు ఇండ్లను త్వరగా పూర్తిచేసుకోవాలని హౌసింగ్ పీడీ విజయ్‌పాల్ రెడ్డి అన్నారు. బుధవారం సదాశివనగర్ మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదప్రజల కోసంగూడులేని నిరుపేదలకు అందరితో సమానంగా ఇల్లు ఉండాలన్న ఆలోచనతో రూ.5లక్షలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరగా ఇల్లు పూర్తి చేసుకోవాలని తెలిపారు. లబ్ధిదారులతో ఆయప మాట్లాడి ఇల్లు నిర్మాణంలో కలుగుతున్న ఇబ్బందులను, అధికారులు సహకరిస్తున్న తీరు, ఏఈల పర్యావేక్షణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఆర్ఐ సాహిత్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

గాంధారి, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): గాంధారి మండలంలోని గుజ్జుల్‌తాండా, మోతుసంగం గ్రామాల్లో మొక్కజొన్న, వరి పంటలను మండల వ్యవసాయాధికారి రాజలింగం ఏఈవోలతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న, వరి పంటలో కాండం తొలుచు పురుగు నష్టాన్ని గమనించారు. వరి పంటలో కాండం తొలుచు పురుగు నివారనకు ఎకరాలకు 4కిలోల క్లోరంత్రానిల్ ప్రోల్ కణికలను 10కిలోల ఇసుకలో కలిపి చల్లాలని, మొక్కజొన్నలో ఎమామెక్టిన్ బెంజోయేట్ 18.5ఎస్‌జీ ఎకరాకు 200గ్రాములు, క్లోరాంతానీల్ ప్రోల్ 100మిల్లీలీటర్లను 200ల లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ పద్ధతులను రైతులు తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

గాంధారి, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగ్లూర్ తాండాలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏసీడీ పీవో ప్రసన్న బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ పరిదిలోని గర్భిణీలు, బాలింతలు ఉదయం అంగన్‌వాడీ కేంద్రంతో ఇచ్చే పౌష్టికాహారం పాలు, గుడ్డు క్రమం తప్పకుండా తినాలని, అవి తింటే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. 0 నుండి 6సంవత్సరాల పిల్లలు పౌష్టికంగా, ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ వినోదిని, అంగన్‌వాడీ సిబ్బంది శారద, సభ్రుత, చిన్నారుల తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యమెందుకు?

సదాశివనగర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం ఎందుకు జరుగుతుంది, ఇబ్బందులు ఏమిటని జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) చందర్‌నాయక్ ఆరా తీశారు. బుధవారం అతి తక్కువ నిర్మాణం ఉన్నందున మండలంలోని మల్లుపేట గ్రామాన్ని ఆయన సందర్శించారు. మల్లుపేట గ్రామంలోనే ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో తక్కువ ప్రగతి కలదని గ్రామస్థులతో మాట్లాడి మంజూరైనా ఇందిరమ్మ ఇళ్లను తొందరగా ప్రారంభించాలని సూచించారు. మండల అధికారులు మల్లుపేట గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడి సస్పెన్షన్

బాన్సువాడ రూరల్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలోన ఇజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంప్యూటర్లు ఏమైనట్లు అన్న కథనాన్ని గత నెల 29న ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన కథనాన్ని స్పందించిన విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి బాధ్యుడైనా పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్‌ను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సస్పెండ్ చేయడం జరిగిందని ఎంఈవో నాగేశ్వర్‌రావు బుధవారం తెలిపారు. పాటశాల కంప్యూటర్ల మాయం వెనుక పాఠశాల ఉపాధ్యాయుల పాత్రపై మరింత లోతుగా విచారణ చేసినట్లైయితే మొత్తం బండారం బయట పడుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

సోదర - సోదరీమణుల అనుబంధానికి ప్రతీక రాఖీ

బాన్సువాడ టౌన్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : సోదర - సోదరీమణుల మధ్య ఉన్న అనుబంధానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తోంది. ఈ రోజున ప్రముఖ రాజకీయనాయకులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ తమ ఆత్మీయులతో కలిసి పండుగను జరుపుకుంటారు.సోదరీమణులతో రాఖీ కట్టించుకోవడం, ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేయడం ఒక సాంప్రదాయంగా మారింది. మాజీ స్పీకర్ , ప్రస్తుత ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రతీ యేడాది రక్షాబంధన్ రోజున తన అక్క సత్యవతి చేత రాఖీ కట్టించుకుంటారు. రాజకీయంగా ఎంత బిజీగా ఉన్నా , ఆయన రాఖీ పండుగ రోజున అక్క దగ్గరకు వెళ్లి ఈ వేడుకను జరుపుకోవడం ఆయనకు సంప్రదాయంగా మారింది.

ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి


భిక్కనూరు బీసీ హాస్టల్‌లో జయశంకర్ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

భిక్కనూరు, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతిని భిక్కనూరు మండలకేంద్రంతో పాటుగా మండలంలోని ఆయాగ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్కనూరు మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో, టీజీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, బీసీ హాస్టల్‌లో, ఆయాగ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జయశంకర్ చిత్రపటానికి అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయాశాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దోమకొండ: మండలంలోని మాందాపూర్ గ్రామంలో తెలంగాణ భావజాలానికి ప్రాణం పోసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా స్థానిక ప్రజలు బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన త్యాగాలు, చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు.

సదాశివగనర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రొఫేసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో సంతోష్ కుమార్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సురేందర్‌రెడ్డి, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి రూరల్: ఎల్లారెడ్డి మండల పరిధిలోని మత్తమాల గ్రామంలో ప్రొఫేసర్ జయశంకర్ జయంతిని బుధవారం మాజీ జడ్పీటీసీ ఉషాగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఉషాగౌడ్ మాట్లాడారు.

లింగంపేట: జయశంకర్ సార్ జయంతిని లింగంపేటలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ నరెందర్ మాట్లాడారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎపీడీవో నరేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్, బీజేపీ మండల పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు క్రాంతితో పాటు కార్యకర్తలు తల్వార్ సాయిలు, రాంచందర్‌లు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బాన్సువాడటౌన్ : జయశంకర్ జయంతిని బుధవారం బాన్సువాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో , సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అధికారులు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

మద్నూర్: జయశంకర్ జయంతి తహసీల్దార్ కార్యాలయం, గ్రామ పంచాయితీలో, గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎం.డి.ముజీబ్ మాట్లాడారు. గ్రామ పంచాయితీలో కార్యదర్శి సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జయశంకర్ జయంతిని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరాస్ సాయిలు, పద్యకవి వెంకట్ నాయబ్ తహసిల్దార్ శివ రామకృష్ణ, శరత్, గిర్దవార్ ఎం. శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నసురుల్లాబాద్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల కార్యాలయలలో బుధవారం అధికారులు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సువర్ణ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.

ఎల్లారెడ్డి: తహసీల్దార్ కార్యాలయంలో జయశంకర్ చిత్ర పటానికి తహసీల్దార్ ప్రేమ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహేష్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జి ఎంపీడీవో ప్రకాష్, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో, కళాశాలలో జయశంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

బిచ్కుంద: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అశోక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హన్మండ్లు, కోఆర్డినేటర్ రమేష్‌బాబు, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట: మండలంలోని కొండాపూర్ గ్రామపంచాయతీలో జయశంకర్ జయంతి వేడుకలను ఐకేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ హనుమాన్లు, పంచాయతీకార్యదర్శి శ్రీజ, సీసీ భాగయ్య, వివోఏలు సాయిలు,భాగ్యలక్ష్మీ, రజిత, కారోబార్ భద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి: స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని మండల అభివృద్ధి అధికారి సయ్యద్ సాజిద్ అలీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కామారెడ్డిటౌన్: జయశంకర్ జయంతిని పురస్కరించుకోని బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జయశంకర్ విగ్రహాలకు టీఎన్‌జీవో ఎ,బీఆర్ఎస్, తదితర సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి నాగరాజు,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్‌రెడ్డి, గెరిగంటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు

మద్నూర్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : మధ్యాహ్న భోజన నిర్వాహకుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని, వారి సమస్యలను పట్టించుకోకపోగా కనీసం వారికి చెల్లించాల్సిన జీతాలను నెలల తరబడి పెండింగ్‌లో పెడుతోందని మధ్యాహ్న భోజనం బిల్లుల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు బుధవారం హైదరాబాద్‌లోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయ ముందు ధర్నా కార్యక్రమానికి తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మద్నూర్. డోంగ్లి. మండలాల మధ్యాహ్న భోజన పథకం కార్మికులు. సిఐటియు జిల్లా నాయకులు సురేష్ గొండ. వీరికి మద్దతు తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేసి న్యాయం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

లింగంపేట: మండలంలోని వివిద ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను బుధవారం లింగంపేట పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పేండింగ్ బిల్లులను చెల్లించాలని, చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ బుధవారం హైదరాబాద్‌లోని విద్యాశాఖ కార్యాలయం ముట్టడికి పిలుపు నిచ్చారు. దీంతో పోలీసులు వారిని హైదరాబాద్‌కు వెళ్లకుండా ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు వడ్ల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, లక్ష్మీబాయిలతో పాటు ఇతరులను అరెస్ట్ చేశారు.

నేడు నులి పురుగుల నివారణపై శిక్షణ

బాన్సువాడటౌన్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నూలిపురుగుల నివారణపై శిక్షణ కార్యక్రమం ఉంటుందని మండల విద్యాధికారి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి వైద్యాధికారులు, విద్యాశాఖాధికారులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

ఈత మొక్కలను విరివిగా నాటాలి

కామారెడ్డిటౌన్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి):ఈతమొక్కలను విరివిగా నాటాలని ఎక్సైజ్ సీఐ సంపత్‌కృష్ణ అన్నారు. బుధవారం కామారెడ్డి టీసీఎస్-1 ఆధ్వర్యంలో రాఘవపూర్‌లో వనమహోత్సవం సందర్భంగా ఈత మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన కల్లు అందేవిధంగా విరివిగా ఈత మొక్కలను నాటాలని సూచించారు. ప్రతి ఒక్కరు కనీసం ఒక్క మొక్కనాటి దాని సంరక్షణ చర్యలు చేపట్టినప్పుడే భవిష్యత్తు తరాలకు పచ్చని చెట్లను అందించిన వారమవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి టీసీఎస్-1 అధ్యక్షుడు రాజాగౌడ్,మాజీ అధ్యక్షుడు చంద్రంగౌడ్, డైరెక్టర్‌లు శ్రీధర్‌గౌడ్, శివరాంప్రదీప్‌గౌడ్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలరాజుగౌడ్, జీవన్‌గౌడ్, నర్సాగౌడ్, అనిల్‌కుమార్‌గౌడ్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో సోయా పంట పరిశీలన

మద్నూర్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాలలో రైతులు వానాకాలం వేసిన సోయా పంటను శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మద్నూర్ రైతు వేదికలో సోయాబీన్ పంటపై క్షేత్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ మిషన్ ఎడిబుల్ ఆయిల్ (ఎన్ఎంఈవో) పథకం కింద డీఎస్‌బీ34 రకం సోయాబీన్ పంటపై బుధవారం క్షేత్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించి రైతులకు సోయాబీన్ పంట మీద ప్రస్తుత పంట యాజమాన్య పద్ధతులను వివరించారు. సోయాబీన్ పంట తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏరువాక శాస్త్రవేత్త అనిల్ రెడ్డి రైతులకు సలహాలు అందజేశారు.


ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎల్లారెడ్డి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ అభివృద్ధికి రూ 2.34 కోట్ల నిధులు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు చిత్రపటాలకు బుధవారం మార్కెట్ కమిటీ ఆవరణలో చిత్రపటాలకు చైర్ పర్సన్ మా రెడ్డి రజిత రెడ్డి, ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కృషి వల్ల ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ అభివృద్ధికి నిజమైన మంజూరు చేయించారని, అదేవిధంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జొన్నల రాజు, డైరెక్టర్లు నాగం శంకరయ్య ముప్పిడి హరి నారాయణ, శీను, కార్యదర్శి శ్రీకాంత్, సిబ్బంది శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్లేట్‌లెట్ మిషన్‌ను ప్రారంభించాలి

కామారెడ్డి టౌన్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డెంగ్యువ్యాధితో బాధపడుతున్నవారికోసం తీసుకువచ్చిన ప్లేట్‌లెట్స్ మిషన్‌ను త్వరగా అందుబాటులోకి తేవాలని రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త బాలు అన్నారు. రూ.40లక్షలు పెట్టి తీసుకువచ్చిన మిషన్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికారులు మీనమేషాలు లెక్కించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. వెంటనే మిషన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

తలమడ్లలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం

రాజంపేట, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలంలోని తలమడ్ల గ్రామంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి తెలిపారు. 11 ఏళ్ల మోదీ పాలనలో కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేస్తు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిని వివరించామన్నారు. కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లోబుద్ధిచెప్పి బీజేపీకి అండగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీజేవైయం అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు రాజిరెడ్డి,సాయిరెడ్డి, రమేష్,సంజీవరెడ్డి,సంతోష్‌కుమార్,బాలయ్య, రఘు, చంద్రం, ప్రభాకర్,మనోహర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలపై అవగాహన

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె ధవాఖానా వైద్యుడు అజ్మొద్దిన్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను స్థానిక గర్భిణీలు, బాలింతలు, మహిళలకు వివరించారు. చంటి పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవని, పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలకు ఎంతగానో తొడ్పాడతాయని అన్నారు. కొంతమంది మమిళలు ముర్రుపాల గురించి అపోహలు వ్యక్తం చేస్తున్నారని, ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా పిల్లలకు పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సిబ్బంది దుర్గా, లక్ష్మీ, వైద్య సిబ్బంది స్వప్న, వసంత, పద్మ, శోభ, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నసురుల్లాబాద్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సమీకృత భవన ఆలయ ఆవరణలో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మైలారం మాజీ సొసైటీ చైర్మన్ పెరిక శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్‌డిఎఫ్ నిధుల కింద 12 లక్షల రూపాయలు మంజూరు అవడంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యామల, మాజీ ఎంపీటీసీ కంది మల్లేష్, నాయకులు పెద్దకాపు సాయిలు, చంచు సాయిలు, ప్రతాప్, మజీద్, మైస గౌడ్, ఖలీల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఆర్డీవో

నాగిరెడ్డిపేట, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డి పేట మండలంలోని గోలి లింగాల్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళను బుధవారం ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం గోలి లింగాల్ మంజీరా నది నుంచి ఇసుకను తరలించే స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు మంజీరా నది నుంచి ఇసుకను అందించేందుకుగాను ఆయన ఇసుక తరలించే స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రావు. పంచాయతీ కార్యదర్శి సంతోష్ , మండల కాంగ్రెస్ నాయకుడు సురేందర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

కాసులే లక్ష్యంగా.

(5వ పేజీ తరువాయి)

కానీ చాలా డయాగ్నస్టిక్ సెంటర్‌లలో అసలు బోర్డులనేవి ఉండడం లేదు. దీనివల్ల వారు ఎంత డిమాండ్ చేస్తే అంత ఇవ్వాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. జిల్లాలో ఉన్న కొన్ని లేబరేటరీల్లో పట్టా ఉన్న వారు కూడా కానరావడం లేదు. నిబంధన ప్రకారం యూరిన్ కల్చర్, బ్లడ్ కల్చర్, ప్లేట్‌లెట్ కౌంట్ వంటి పరీక్షలు చేయవలసిన పాథోలజిస్టులు, మైక్రో బయోలజిస్టులు, ఎల్‌టీలు చాలా డయాగ్నిస్టిక్ సెంటర్లలో లేరు. అరువుకు తెచ్చిన సర్టిఫికెట్లతో కొద్దిరోజులు పదో తరగతి, ఇంటర్ చదివి ల్యాబ్‌లలో పని చేసి కొద్దిమేర అవగాహన కలిగితే చాలు డయాగ్నస్టిక్ సెంటర్‌లు ఏర్పాట్లు చేసి పరీక్ష రిపోర్టులు ఇస్తున్నారనేది జగమెరిగిన సత్యం. అసలు డెంగీ నిర్ధారణ చేయాలంటే టీ హబ్‌కు మాత్రమే పంపాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నా కొందరు తమను ఎవరూ పట్టించుకుంటారని వారికి తోచిన విధంగా రిపోర్టులు అందిస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందాక ఆ కేస్‌షీట్‌లను దగ్గరే పెట్టుకుంటూ ఆధారాలు లేకుండా చూసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

దోపిడీకి అడ్డుకట్టపడేనా?

రిజిస్ట్రేషన్ లేకుండానే వందల వరకు జిల్లాలో డయాగ్నస్టిక్ సెంటర్‌లు నిర్వహిస్తున్నట్టు సమాచారం. ముఖ్యంగా వైరల్ జ్వరాలు వ్యాప్తి అధికంగా ఉండటం వీరికి కలిసి వస్తోంది. జ్వరం రాగానే తమకు ఏమైందోనని భయంతో రోగులు డయాగ్నస్టిక్ సెంటర్లకు పరుగులు తీస్తుండడంతో ఇదే అదనుగా వారు దోచేసుకుంటున్నారు. తనిఖీలు చేపట్టాల్సిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఫిర్యాదు వస్తేనే కదులుతామని చెబుతుండడంతో ఇంటర్ మీడియట్ కూడా పాస్ కాని వ్యక్తులు సైతం పరీక్షలు నిర్వహిస్తున్నారు. వారు చేసిన రిపోర్టులను చూసి డాక్టర్లు రోగులకు సమాధానాలు చెబుతున్నారు. మరికొన్ని చోట్ల రోగులకు వ్యాధుల లక్షణాలు ఉండడం రిపోర్టులలో ఎలాంటి ఇబ్బంది లేదని సూచిస్తుండడంతో వైద్యులు మరో డయాగ్నస్టిక్ సెంటర్‌లకు రిఫర్ చేస్తున్నారు. దీంతో డబుల్ ఖర్చులతో పాటు మొదటి రిపోర్టుకి మరో రిపోర్టుకి తేడాలు వస్తుండడం పట్ల ప్రజలు పెదవి విరుస్తున్నారు. డయాగ్నస్టిక్ సెంటర నిర్వహనపై ప్రత్యేక డ్రైవ్ చేపడితే దోపిడీకి అడ్డుకట్టే పడే అవకాశం ఉంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి.

అనుబంధాల ఆన్‌లైన్ రాఖీ

(5వ పేజీ తరువాయి)

ఈ కామర్స్ వెబ్‌సైట్లు (అమేజాన్, ఫ్లిప్‌కార్ట్, ఐజీపీ, రాఖీ.కామ్) రాఖీ పంపిణీకి ప్రత్యేక ఆఫర్లు ప్రకటించాయి. ఇండియాలోనే కాకుండా అమెరికా, కెనడా, యూకే, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఉన్న సోదరులుకు రాఖీలు, గిఫ్ట్ హ్యాంపర్లు పంపుతున్నారు. గ్లోబల్ డెలివరీ పేరుతో ప్రత్యేక చార్జీతో పండుగరోజే అందజేయనున్నట్లు కొన్ని కంపెనీలు ప్రటించాయి. కొన్ని సంస్థలు తక్కువ ఖర్చుతో రాఖీ ఓన్లీ డెలివరీ అనే ఎంపికను కూడా అందిస్తున్నాయి.

పోస్టల్ శాఖ ప్రత్యేక సేవలు

పోస్టల్ డిపార్ట్‌మెంట్ కూడా రాఖీ పండుగను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక రాఖీ కవర్లను విడుదల చేసింది. ఈ కవర్లను గాలి, నీరు దుమ్ము తగలకుండా ప్రత్యేకంగా డిజైన్ చేశారు. దేశవ్యాప్తంగా 1-5 రోజుల్లో బట్వాడా చేసేలా స్పీడ్ పోస్టు సేవలను మెరుగుపరిచారు. అంతర్జాతీయ రాఖీ పంపిణీ కోసం ఇంటర్నేషనల్ స్పీడ్ పోస్టు సేవ అందుబాటులో ఉంది. పోస్టల్ రాఖీల MøP... epostoffice.gov.inలో నమోదవ్వాలి.

ఆర్టీసీ, రైల్వే, కొరియర్ సంస్థల వేగం

తెలంగాణ ఆర్టీసీ, రైల్వే పార్సిల్ విభాగాలు చిన్న పార్సిళ్లను వేగంగా రవాణా చేసేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశాయి ముఖ్యంగా ప్రధాన నగరాలు, పట్టణాల నుంచి ఇతర రాష్ట్రాలకు వేగంగా చేరేలా చర్యలు తీసుకుంటున్నాయి. రైల్వే ప్రయాణికులు confirm Tkt, ixigo trains, zoopÆðÿ యాప్‌లో పీఎన్ఆర్ నెంబరు ఎంటర్ చేసి రాఖీ డెలివరీ ఎంచుకోవచ్చు. బట్వాడా సేవల్లో డీహెచ్ఎల్ ఫెడెక్స్, బ్లూడార్ట్, డీటీడీసీ వంటి ప్రైవేటు సంస్థలు కూడా విదేశాలకు రాఖీలు పంపించేందుకు ప్రత్యేక ప్లాన్లను ప్రకటించాయి. వీటిలో కొన్ని సంస్థలు డోర్ టూ డోర్ పికప్ అండ్ డెలివరీ సదుపాయాన్ని కూడా అందిస్తున్నాయి.

డిజిటల్ ట్రెండ్

రాఖీ వ్యాపారంలో డిజిటల్‌గా పెనవేసుకుంటున్న మార్కెట్‌లో జోష్ కనిపిస్తోంది. పూలు, చాక్లెట్లు, గిఫ్ట్ ఐటెమ్స్‌తో కూడిన సంప్రదాయ రాఖీలు నుంచి మోడ్రన్ డిజైన్‌లు వరకు పెద్ద మొత్తంలో అమ్మకాలు జరుగుతున్నాయి. క్యూఆర్ కోడ్‌లతో రాఖీలు, పర్సలైజుడ్ ఫొటో రాఖీలు, బ్రదర్ సిస్టర్ మ్యాచింగ్ బాక్స్‌లు వంటి క్రియేటివ్ ఐటెమ్స్ డిమాండ్‌లో ఉన్నాయి.


ఢిల్లీలో పాల్గొన్న రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్

ఢిల్లీ ధర్నాలో ఆగ్రోస్ చైర్మెన్ కాసుల

బాన్సువాడటౌన్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : ఓబీసీ బిల్లుకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద తలపెట్టిన ధర్నాలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్ పాల్గొన్నారు. ఈ ధర్నాలో మంత్రులు దామోదరరాజనర్సింహా, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు , పొన్నం ప్రభాకర్‌లతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

సైబర్ మోసగాళ్ల వలలో పడకండి

పెద్ద కొడప్‌గల్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మండల ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండ జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ అరుణ్‌కుమార్ ప్రజలకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు రోజురోజుకు సైబర్ నేరాలు పెరగిపోతున్నాయని ఈ విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బ్యాంకుల పేరిట, పిఎం కిసాన్ పేరిట ఏపికె ఫైళ్ళను సైబర్ నేరగాళ్ళు పంపుతున్నారని ఇటువంటి వాటిని క్లిక్ చేసి డబ్బులు పోగొట్టుకోరాదని సూచించారు. దీంతో పాటుగానే రాఖీ గిఫ్ట్‌లు. ఇంటి వద్దే ఉంటూ పనిచేసుకుంటూ లక్షలు సంపాదించవచ్చని ఆశ చూపి లింక్‌లను పంపుతారని వాటిని నమ్మరాదన్నారు.